## విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్సీ కవిత

వైష్ణవిగౌడ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

వెల్దండ, ఏప్రిల్ 23 : మండలంలోని అజిలా పుల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సిద్దగోని రమేశ్‌గౌడ్ కూతురు వైష్ణవి ఇంటర్ ఫలితాల్లో 470 మార్కులకు గాను 468 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మిషన్ భగీరథ వైస్‌చైర్మన్ ఉప్పల వెంకటేశ్ బుధవారం హైదరాబాద్‌లో విద్యార్థి వైష్ణవిని శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించి అభినందించారు. వారికి రమేశ్‌గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాపాలనలో రైతులకు పెద్దపీట

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

కొనుగోలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

బిజినేపల్లి, ఏప్రిల్ 23 : ప్రజాపాలనలో రైతులకు పెద్దపీట వేస్తారని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తారని తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చి రైతులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో ఖతాలప్ప, ఏవో నీతి, సీఈవో రవి, సింగిల్‌విండో చైర్మన్ బాలరాజ్‌గౌడ్, రాములు, నసీర్, తిరుపతయ్య, మధుసూదన్‌రెడ్డి, రాంచందర్, పర్వతాలు, వెంకటస్వామి, సత్యం, వెంకటేశ్‌గౌడ్, కృష్ణారెడ్డి ఉన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోరాదు

- అదనపు కలెక్టర్ అమరేందర్

ఉప్పునుంతల, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వడ్లు తెచ్చే రైతులకు అధికారులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ సూపరింటెండెంట్ మధు, డీసీవో రఘునాథ్‌రావు, తాసీల్దార్ ప్రమీల, ఆర్ఐ సుజాత, సింగిల్‌విండో చైర్మన్ భూపాల్‌రావు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జేసీ

### భూ భారతితో రైతులకు మేలు

ఉప్పునుంతల, ఏప్రిల్ 23 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ప్రకారం ప్రతిరైతుకు మేలు జరుగుతుందని అదనపుకలెక్టర్ అమరేందర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో రైతువేదికలో జరిగిన భూ భారతి చట్టం అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకవచ్చిన భూభారతి చట్టంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రమీల, ఏవో రమేశ్, నాయకులు అనంతలెడ్డి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీనివాస పద్మావతి విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 23 : ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని శ్రీనివాస పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకుగానూ 461 మార్కులతో జే.అఖిల, జోత్స్న 457, ఆయేషా సుల్తానా 457, కృష్ణవేణి 455, కుమార స్వామి 455, డీ.సింధూజ 453, ఎం.సృజన 452, జీ.అంజలి 443, బాలు 443, అయాన్‌ఖాన్ 438, ఎస్. గంగాధర్ 429, భరత్ 426, లావణ్య 419, షేక్ అబ్దుల్ మాలిక్ 417, లిఖిత్ 410, ధరణి 407, మాధవి 405, బైపీసీ విభాగంలో 440 మార్కులకుగానూ 400 మార్కులతో అక్షిత, సీఈసీ విభాగంలో 400 మార్కులకుగానూ 461 మార్కులను నిహారిక సాధించింది. ఉత్తమ ఫలితాలు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్‌రావు, అధ్యాపక బృందం అభినందించింది.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gundoju Suresh S/o Gundoju Janga Chary, aged 30 years, Occ: Agriculture, R/o H.No.3-17, Medipur Village, Tadoor Mandal, Nagarkurnool Dist. **Applicant / Borrower/ Property holder,** K.Maneesha W/o Gundoju Suresh, aged 25 years, Occ: House wife R/o H.No.3-17, Medipur Village, Tadoor Mandal, Nagarkurnool Dist., **Co-Applicant** నా కక్షిదారులైన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్. జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇచ్చిన ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇచ్చిన ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సున (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇచ్చిన ఆస్తిని ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్. జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన అక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
All that the part & parcel of residential house open plot extent 1214.17 Sq.yards, in Sy.No.194/1A/4, situated within the limits of Medipur Village, Tadoor Mandal, Nagarkurnool Dist.
**bounded by: East:** House of Ashok Reddy, D. Raja Reddy, B. Mallesh & B.Laxmaiah, **West:** CC Road, **North:** CC Road, **South:** House of G. Pushpalatha and Niranjan

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

### బీఆర్ఎస్‌తో గాలియాదవ్ సంబంధం లేదు

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 23 : మున్సిపల్ షాప్ కిరాయి గొడవలో గాయపడ్డ గాలియాదవ్ కొన్ని సామాజిక మాధ్యమాల్లో బీఆర్ఎస్ నాయకుడని ప్రచురించడం సరైందికాదని పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు బుధవారం ఖండించారు. కాగా వారు మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ మల్లురవికి పనిచేశారు. కావున బీఆర్ఎస్‌కు ఆయనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎవరు పాల్పడిన ఉపేక్షించేది లేదన్నారు.

### బాధితులకు ఇండ్లస్థలాలు ఇవ్వాలి

చారకొండ, ఏప్రిల్ 23 : కోదాడ–జడ్చర్ల రహదారి విస్తరణలో మర్రిపల్లి–చారకొండ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణంలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలని సీపీఐ జిల్లా నేత శ్రీనివాసులు ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**CHANGE OF NAME**
I, **NARSIMULU** S/o **CHENNAIAH,** R/o H.No: 1-14, Burgula, Farooq nagar, Rangareddy, T.S.,-509202. I have changed my name as **MACHARAM NARSIMULU GOUD** S/o **CHENNAIAH GOUD.**

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

# వరంగల్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ యువజన నియోజకవర్గ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్

అచ్చంపేట : ఎడ్దుమిట్టతండాలో వరంగల్ సభ వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న వంశీనాయక్

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 23 : ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు వంశీనాయక్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చేదురు బావితండా, కొర్రతండా, దుబ్బతండా, ఐనోల్, శివారు తండా, సింగారం, పెద్దతండా, ఎడ్దుమిట్టతండాలలో పార్టీ నాయకులతో పర్యటించి సభను విజయవంతం చేయాలని ప్రచారం చేశారు. ప్రతిగ్రామంలో పెద్దఎత్తున వాల్ పోస్టర్లను అంటించి ప్రచారం నిర్వహించాలని కోరారు. స్థానిక నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.

### వరంగల్ సభకు తరలిపోదాం

వంగూరు, ఏప్రిల్ 23 : ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పెద్దెత్తునా తరలి పోదామని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి వేనేపల్లి గణేశ్ రావు గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వంగూరులో బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం రజతోత్సవ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, అంజి, జైపాల్‌రెడ్డి, ఎల్లా గౌడ్, శ్రీనివాసులు, జీవన్, నాగేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, రాజు, లక్ష్మణ్, బాల స్వామి, జంగిరెడ్డి, సతీశ్, సాయిబాబు, లక్ష్మణ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

### సభను విజయవంతం చేద్దాం

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : వరంగల్ ఎల్కతుర్తిలో ఈనెల బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జిల్లా నుంచి పెద్దసంఖ్యలో తరలి వెళ్లాలని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేశ్ పిలుపునిచ్చారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జాగృతి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రజతోత్సవ సభకు రైతులు యువత, పార్టీశ్రేణులు, అభిమానులు, నిరుద్యోగులు పెద్దఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా నాయకులు జగపతి, మల్లేశ్, శ్రీశైలంయాదవ్, కృష్ణ, శేఖర్ పాల్గొన్నారు.

### వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

అచ్చంపేట టౌన్, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఛలో వరంగల్ వాల్ పోస్టర్‌ను పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కొర్ర వంశీనాయక్ బుధవారం ఆవిష్కరించారు. అచ్చంపేట మండలంలోని వివిధ గ్రామాలు చేదురు బావి తండా, కొర్ర తండా, దుబ్బతండా, ఐనోల్, శివారు తండా, కాన్య తండా, సింగారం పెద్ద తండాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఈ నెల 27న వరంగల్ బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్‌ను ఉపాధిహామీ కూలీలతో కలిసి ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయకులు దాసరి మల్లయ్య, మాజీ సర్పంచులు కిషన్, లాల్య, చంద్రు, హున్యా, గోపాల్, రమేశ్, సామ్యా, సూర్యల తదితరులు పాల్గొన్నారు.

### రజతోత్సవానికి తరలాలి

చారకొండ, ఏప్రిల్ 23 : ఈనెల 27న వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవాన్ని గులాబీ శ్రేణులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల నేత, జేపల్లి మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జేపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌లో జరిగే సభకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో మండలం నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలను తరలించేందుకు కృషి చేస్తున్నామన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, గోవర్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : సమావేశంలో మాట్లాడుతున్న జాగృతి జిల్లా అధ్యక్షుడు గణేశ్

అచ్చంపేటలో రజతోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వంగూరులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నేతలు

### విద్యార్థిని అభినందించిన మాజీడీజీపీ

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 23: జూనియర్ ఎంపీసీలో 469 మార్కులతో రాష్ట్ర ర్యాంకు సాధించిన పుట్టపాగ వర్షినిని మాజీ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ బుధవారం అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో రాణించి మంచి స్థాయిలో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. కష్టపడి చదివే వారికి పేదరికం అడ్డుకాదన్నారు.

### బాల్యవివాహాన్ని అడ్డుకున్న పోలీసులు

తిమ్మాజిపేట, ఏప్రిల్ 23 : మండలంలోని ఒక గ్రామంలో బాల్యవివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎస్సై నరేందర్‌రెడ్డి వివరాల మేరకు.. ఓ గ్రామంలో బాల్యవివాహం అవుతున్న సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి పరిశీలించారు. ఇక్కడి అబ్బాయికి, బిజినేపల్లి మండలం ఓ గ్రామానికి చెందిన అమ్మాయికి వివాహానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అయితే అమ్మాయి మైనర్ కావడంతో వివాహాన్ని అడ్డుకున్నట్లు తెలిపారు. అబ్బాయి, అమ్మాయిలతో పాటు, వారి కుటుంబస భ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి చైల్డ్‌వేల్ఫేర్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

### ప్రయాణికుల సూచనలు పాటిస్తాం

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 23 : ప్రయాణికుల సలహాలు, సూచనలు పాటిస్తామని అచ్చంపేట ఆర్టీసీ డీఎం పీఎండీ ప్రసాద్ అన్నారు. ఆర్డీసీ డిపో పరిధిలోని ప్రజారవాణ సమస్యలపై బుధవారం ప్రజలు, ప్రయాణికులతో కలిసి ఫోన్ ద్వారా డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు. ఉల్పర గ్రామం మీదుగా మరోసర్వీసు తిప్పాలని ప్రయాణికులు కోరారు.

### పాఠశాలకు మెటీరియల్ అందజేత

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 23 : మండలంలోని మంతటి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవిద్యార్థులు సామగ్రిని అందజేశారు. బుధవారం జెడ్పీహెచ్ఎస్, ఎంపీపీఎస్ పాఠశాలలకు రికార్డులు భద్రపర్చుకోవడానికి బీరువాలు రూ.లక్ష 20వేల విలువైన సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో బాలస్వామి, మాజీసర్పంచ్ నాగయ్య, కరుణాకర్, కారోబార్ కృష్ణయ్య, రాఘవేంద్ర, లింగారెడ్డి, శ్రీను, సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా యువవికాసం కేటాయింపు చేయాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ విజయేందిర బోయి

మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ విజయేందిర బోయి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 23 : ప్రణాళిక బద్ధంగా యువవికాసం లక్ష్యాల కేటాయింపు చేయాలని, లాభదాయకమైన యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇండ్ల నిర్మాణంలో అన్నిదశల్లో లబ్ధిదారులకు సహకరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో రాజీవ్‌యువ వికాసం దరఖాస్తులు విచారణ ప్రక్రియ, మండలస్థాయిలో విచారణ టీముల ఏర్పాటుపై అదనపు కలెక్టర్ దేవసహాయం, ఎల్ డీఎం, డీఆర్ డీవో, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ సంక్షేమశాఖ అధికారులు, ఎంపీడీవోలు, బ్యాంకర్లు, ఏపీవోలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాజీవ్ యువవికాసం పథకానికి జిల్లావ్యాప్తంగా 42,335 దరఖాస్తులు ఇచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారుల విచారణ ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా జరగాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జరగాలని సూచించారు. మండల స్థాయిలో విచారణ చేయడానికి ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారి, బ్యాంకు మేనేజర్లు, ఎస్సీ,ఎస్టీ, బీ.సీ, మైనార్టీ, ఈబీసీ అధికారులు, డీఆర్ డీవో సిబ్బందితో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

### భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి

ఊర్కొండ, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టం అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా కలెక్టర్ విజయేందిరా బోయి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల యొక్క దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని రూపొందించారన్నారు.

సాయికిరణ్‌ను స్వీటు తినిపిస్తున్న స్థానికులు

### సివిల్స్ విజేతకు అభినందనల వెల్లువ

అచ్చంపేట, ఏప్రిల్ 23 : నల్లమల ప్రాంతం మన్ననూర్ గ్రామానికి చెందిన సివిల్స్ విజేత సాయికిరణ్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తండ్రి లింగయ్య పెద్దకొత్తపల్లి మండలంలో ఎంపీవోగా విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డులో ప్రముఖులు, గ్రామస్తులు ఇంటికి వెళ్లి సాయికిరణ్‌ను అభినందించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, మాజీఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కలెక్టర్ బదావత్ సంతోష్, సిద్దిపేట కలెక్టర్ మనూచౌదరి ఇతర ప్రముఖులు చాలా మంది ఫోన్లు చేసి, నేరుగా కలిసి అభినందించినట్లు తండ్రి లింగయ్య తెలిపారు.

### సివిల్ ర్యాంకర్ ఆంజనేయులు

వంగూరు, ఏప్రిల్ 23 : సివిల్స్ ఫైనల్ ఫలితాల్లో ఏఐఆర్ ర్యాంకు సాధించిన మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోకమళ్ల ఆంజనేయులు బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్, పూలే విగ్రహాలకు పూలమాల వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### వట్టెం పాఠశాలలో పుస్తక దినోత్సవం

బిజినేపల్లి, ఏప్రిల్ 23 : మండలంలోని వట్టెం గ్రామ పాఠశాలలో బుధవారం క్లాస్‌మేట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పుస్తక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం శౌరీ, మహిమున్నీసాబేగం, విమల, రాధిక, సబిత, పర్వీన్‌బేగం, అంజనమ్మ, శివకుమార్ ఉన్నారు.

### పాఠశాలకు వంటపాత్రల అందజేత

బిజినేపల్లి, ఏప్రిల్ 23 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు బుధవారం ఎంఈవో రఘునందన్‌శర్మ, తాసీల్దార్ శ్రీరాములు వంటపాత్రలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీఈవో ఖతాలప్ప, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

### విద్యార్థులకు సన్మానం

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను బుధవారం ప్రిన్సిపల్ రామిరెడ్డి ఆధ్వర్యంలో అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థులకు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామిరెడ్డి,వైస్ ప్రిన్సిపల్ వేణు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కల్వకుర్తి, ఏప్రిల్ 23 : కల్వకుర్తి పట్టణం గాంధీనగర్ కాలనీకి చెందిన అరవింద్ చారి కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ సభ్యులు అండగా నిలిచారు. రోడ్డు ప్రమాదంలో అరవింద్‌చారి మృతి చెందడంతో విషయాన్ని తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ బృందం బాధిత కుటుంబానికి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు గౌడ్, రావూఫ్, శ్రీకాంత్, రమేశ్, కార్తిక్ పాల్గొన్నారు.

### పశువులను కాపాడుకుందాం

వెల్దండ, ఏప్రిల్ 23 : రోగాలబారి నుంచి పశువులను కాపాడుకుందామని మండల పశువైద్యాధికారి డాక్టర్ శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మండలంలోని లాల్ తండా, ఎంజీతండా, మర్రి గుత తాండ గ్రామాల్లో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిబ్బంది నరేశ్‌రెడ్డి, నరసింహ, ఫణింధర్ ఉన్నారు.

### జిల్లా ప్రధాన న్యాయమూర్తికి సన్మానం

బొకే అందజేస్తున్న సూర్యపల్లిమస్తాన్

అచ్చంపేట, ఏప్రిల్ 23 : జిల్లా ప్రధానన్యాయ మూర్తిగా బుధవారం బాధ్యతలు చేపట్టిన రమాకాంత్‌ను అచ్చంపేట బార్‌అసోసియేషన్ సభ్యులు కలిశారు. జిల్లా కేంద్రానికి వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. బదిలీపై జిల్లా కోర్టు ప్రధానన్యాయ మూర్తిగా రావడంతో కలిసి సత్కరించినట్లు అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూర్యపల్లిమస్తాన్ తెలిపారు.

## అకాలవర్షం.. అపారనష్టం

- గాలివానకు నేలరాలిన మామిడి, వరి

మామిడి కాయలను చూసి రోధిస్తున్న రైతు వెంకటయ్య

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 23 : వేసవికాలమైన అకాలవర్షాలు రావడంతో చేతికొచ్చిన పంటలు మామిడి, వరి నేలరాలుతున్నాయి. బుధవారం సాయంత్రం అకాలవర్షం కురవడంతో మండలంలో పలు గ్రామాల్లో పంటనష్టం వాటిల్లింది. సాయంత్రం గాలివానతో పాటు తేలికపాటి వర్షం రావడంతో పంటలు దెబ్బతిన్నాయి. మండలంలోని లింగోటంలో మామిడితోట కౌలు రైతులు యాదమ్మ, వెంకటయ్య నష్టపోయారు. తెలికపాటి వర్షంతో పాటు గాలికి మామిడికాయాలు నేలపాలైనాయని విలపించారు. లీజు రూ.4లక్షలు పంటసంరక్షణకు రూ 2లక్షలు తాము ఆరుగాలం కష్టించి తోటను కాపాడుకుంటువచ్చి అమ్మకం చేసేదశలో గాలివాన తమ బతుకుల్లో నిప్పులు పోసిందని వాపోయారు. ప్రభుత్వం పంట నష్టపరిహారం అందించాలని కోరారు.

# ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, ఏప్రిల్ 23 : కశ్మీర్‌లోని పహాల్గాలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని పిరికిపంద చర్యగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు.

### కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 23 : టూరిస్టులపై దాడి చేయడం సరైందికాదని ఆయాసంఘాల నాయకులు అన్నారు. పట్టణంలో దాడిని నిరసిస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.

### కొవ్వొత్తులతో నివాళి

తిమ్మాజిపేట,ఏప్రిల్ 23 : పర్యాటకులపై ఉగ్రవాదులు దాడిచేసి కాల్చి చంపడంపై నిరసన వ్యక్తం చేస్తూ,చనిపోయిన వారికి మండల కేంద్రంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులు బుధవారం రాత్రి నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్‌చౌరస్తావద్ద కొవ్వొత్తులతో సంతాపం వ్యక్తం చేశారు.

### జిల్లా కేంద్రంలో

నాగర్‌కర్నూల్ రూరల్, ఏప్రిల్ 23 : సీపీఎం ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడులపై నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి పర్వతాలు జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 23 : మండలకేంద్రంలో బుధవారం సాయంత్రం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.

నాగర్‌కర్నూల్ అంబేద్కర్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న నాయకులు

లింగాలలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఆయా పార్టీ నాయకులు

### హేయమైన చర్య

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 23 : పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి హేయమైన చర్య అని జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ ప్రకటనలో తెలిపారు.

### కొవ్వొత్తుల ర్యాలీ

లిం